2. సకల సృష్టివలన దేవ – సకల యుగముల = సకల మహిమ గలుగు నీకు – సకల కాలము ॥మహిమ॥

–యెషయా వీరమార్టిన్

## 612 దైవాశీర్వాదము

రా –పంతువరాళి తా –అట

కలుగుఁగాక – దేవా – కలుగుఁగాక – కలుగుఁగాక మా – కిలలో నిప్పుడు – విలువ లేని దయ – గల నీ దీవెన ॥కలుగు॥

1. తనయుని కరుణయుఁ – దండ్రి దేవు దయ – తనరు నాత్మ కృప తప్పక మాకుఁ ॥గలుగు॥
2. మనమున భక్తులు– మరువక యైక్యము –ఘనముగఁ బెంపఁగ – ఘన సహాయము ॥కలుగు॥
3. ఇట్టి యైక్యమును –యేసునితో మరి – గట్టిగఁ బెంచిన – ఘన సౌఖ్యంబు ॥కలుగు॥

–పులిపాక జగన్నాథము

## 613 స్తుతిగానము

రా –రేగుప్తి తా –రూపకము

దీవెనతో సెలవిమ్ము కర్తా – మాకు నీ –దీవెనతో సెలవిమ్ము కర్తా = దీవించి క్షేమంపు – టీవులను దయచేసి – జీవ పోషణవార్త – భావమున సమకూర్చి ॥దీవెనతో॥

1. లోకమున నిన్ను వేఁడుకొని – మేము నీ – లోకమున కొనియాడుకొని = శ్రీకరం బగు దివ్య – లోకంబులోఁ జేరి –యేకముగ స్తోత్రములు – నీకుఁ జెల్లింపఁగ ॥దీవెనతో॥
2. స్తుతి పితృ పుత్ర శుద్ధాత్మ – శుభ మిచ్చు – స్తుతి పితృ పుత్ర శుద్ధాత్మ = స్తుతియించును సర్వ – క్షితి దివ్య సైన్యంబు – లతులితంబగు దేవుఁడని నిన్ను స్తుతియించు ॥దీవెనతో॥



## 614 ముగింపు పాట

రా –శ్రీరాగము తా –అట

పంపుము దేవా – దీవెనలతోఁ – పంపుము దేవా = పంపుము దయ చేతఁ – పతిత పావన నామ – పెంపుగ నీ సేవఁ – ప్రియమొప్ప నొనరింపఁ ॥బంపుము॥

1. మా సేవ నుండిన – మా వెల్తు లన్నియు = యేసుని కొఱకు నీ– వెసఁగ క్షమియించుచుఁ ॥బంపుము॥
2. వినిన సత్యంబును – విమలాత్మ మది నిల్పి = దినదినము ఫలములు –దివ్యముగ ఫలియింపఁ ॥బంపుము॥
3. ఆసక్తితో ని – న్ననిశము సేవింప = భాసురంబగు నాత్మ – వాసి కెక్కఁగ నిచ్చి ॥పంపుము॥

–పులిపాక జగన్నాథము

## 615 ముగింపు స్తుతి

రా –భీంప్లాస్ తా –త్రిపుట

మా దేవునకును స్తోత్రములు – మహిమయు జ్ఞానము నామీదన్ = మాదు కృతజ్ఞతగల స్తుతియు – న్మతి ఘనతా శక్తియు బలమున్ యుగయుగములకును గల్గునుగాక ॥ఆ...మేన్॥

– మొలతాటి విద్యానందము

## 616 *Lord ! dismiss us with Thy blessing*

1. కర్తా మమ్మును దీవించి
క్షేమమిచ్చి పంపుము
జీవాహార వార్త నిచ్చి
మమ్మును పోషించుము.

2. ఇహ నిన్ను వేడుకొని
బహుగా స్తుతింతుము
పరమందు చేరి యింక
సోత్రము చెల్లింతుము.

– జాన్ ఫాసెట్